బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..

» జిల్లాలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు » ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు


కాగజ్‌నగర్ కన్యాకపరమేశ్వరి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఆసిఫాబాద్/కాగజ్‌నగర్/జైనూర్/బెజ్జూరు/కౌటాల/పెంచికలపేట/దహెగాం/సిర్పూర్(టి)//కెరమెరి/చింతలమానేపల్లి/వాంకిడి సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): బతుక మ్మ..బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆదివారం సాయంత్రం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామరపువ్వు, గుమ్మడి పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఉత్సవాలు జరుగనున్నాయి. జి జిల్లా కేంద్రంలోని బజార్‌వాడీ, జన్కాపూర్, పైకాజీనగర్, సందీప్‌నగర్, బ్రాహ్మణ్‌వాడ, తారకరామానగర్, రాజంపేట కాలనీల్లో ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడారు. కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం బతుకమ్మ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఆయా కూడళ్లలో మహిళలు బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆటలు ఆడారు. పట్టణాల్లో చదువుకుంటున్న విద్యార్థినులు సొంతూళ్లకు చేరుకు న్నారు. హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి కాగజ్‌నగర్‌కు చేరుకోవ డంతో రైళ్లు, బస్సులు రద్దీగా ఏర్పడింది. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ప్రేంకుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా మధ్యాహ్నం వర్షం కురవడంతో పలు కాలనీల్లో వరదనీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జైనూర్, మండలంలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని భారతి గ్రామర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సహకార ఛైర్మన్ కొడప హన్ను పటేల్ తదితరులు పాల్గొని బతుకమ్మ వేడుకలను తిలకించారు. కార్యక్రమంలో భారతి గ్రామర్ పాఠశాల కరస్పాండెంట్ పొలిపెల్లి నరేందర్, ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బెజ్జూరు మండల వ్యాప్తంగా మహిళలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో అందంగా పేర్చి బతుకమ్మ ఆడారు. పెంచికలపేట మండల వ్యాప్తంగా మహిళలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో అందంగా పేర్చి బతుకమ్మ ఆడారు. చింతలమానేపల్లి మండలంలో తెలంగాణ సంస్కృతి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. దహెగాంలో ఆడపడుచులు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. సిర్పూర్(టి) మండల వ్యాప్తంగా మహిళలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో అందంగా పేర్చి బతుకమ్మ ఆడారు. కౌటాల మండల వ్యాప్తంగా మహిళలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో అందంగా పేర్చి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. వాంకిడి మండలంలో మహిళలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో అందంగా పేర్చారు. కెరమెరి మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడులకు అధికారులు ఏర్పాట్లు చేశారు.


సర్‌సిల్క్ ఏరియాలో పేర్చిన బతుకమ్మలు


ఆసిఫాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మతో వచ్చిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి


ఆసిఫాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కాగజ్‌నగర్‌లో బతుకమ్మల వద్ద మహిళల సందడి


ఆసిఫాబాద్‌లో..

సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ జీవో 12ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే సహజ, ప్రమాద మరణం, పాక్షిక, పూర్తిస్థాయి అంగవైకల్యం కలిగిన వారికి ఇచ్చే సంక్షేమ నిధులను ఇవ్వాలన్నారు. ప్రైవేటు ఇన్సురెన్స్ కంపెనీలకు బదిలీ చేసిన రూ.346 కోట్లను వెంటనే తిరిగి తీసుకోవాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.9 వేల పెన్షన్ స్కీం అమలు చేయాలని, పెళ్లి కానుక, ప్రసూతి కానుక రూ.30 వేల నుంచి లక్షకు పెంచాలన్నారు. సహజ మరణం అయితే రూ.1.30 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో రాజేందర్, శ్రీనివాస్, బాలకిషన్, అశోక్, ఆనందరావు, రాంచందర్, వెంకన్న, మహేష్, సదయ్య, బాలాజీ, ప్రకాష్, దుర్గయ్య, ఆనంద్‌రావు, నరేష్, అఫ్రోజ్‌ఖాన్, నాగోరావ్, రవి, సత్తన్న, అనీల్, విలాస్, బాలు, శంకర్, ప్రకాష్, కమలాకర్, రమేష్ పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా అవార్డు


అవార్డు అందుకుంటున్న మాజీ సర్పంచ్ కనక ప్రతిభ

జైనూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి: జైనూరు మండలంలోని మార్లవాయికి చెందిన మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేష్ ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన అమ్మ ఒడి నా తెలంగాణ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆశ గీతాంజలి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిష్ఠాత్మకంగా అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విషణ దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నట్లు మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేష్ విలేకరులకు తెలిపారు. సామాజిక సేవ గుర్తింపులో భాగంగా తనకు ఈ అవార్డు వచ్చిందని వాటిని మార్లవాయి గ్రామ పంచాయతీ వాసులకు అంకితం చేస్తున్నామని చెప్పారు. కార్యక్ర మంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క. ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్‌బాబు, కోవ లక్ష్మి పాల్గొన్నారని కనక ప్రతిభ తెలిపారు.

బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

చింతలమానేపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కర్జెల్లి- గూడెం రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతూ ఈ నెల 30న తలపెట్టిన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని సామాజిక కార్యకర్త జాడి దిలీప్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రం నుంచి కర్జెల్లి మీదుగా గూడెంకు వరకు ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని జంబుల్‌ధరి గ్రామానికి చెందిన చౌదరి హరిదాస్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.60 వేల చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నిజాం, సుదర్శన్‌గౌడ్, సోమశేఖర్, శ్రీను, అజయ్ జైశ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హస్టల్‌లలో పని చేస్తున్న డెయిలీవేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పది రోజులుగా కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె కొనసాగు తోంది. సమ్మెలో భాగంగా ఆదివారం కార్మికులు చెట్టుకు ఉరి తాళ్లు వేసుకుని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. రోజుల తరబడి సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం కనికరించడం లేదని చెప్పారు. ఇప్పటికైనా తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాములు, కృష్ణ మాచారి, ప్రభాకర్, వసంత్‌రావు, రాం బాయి, కోటయ్య, సదాశివ్, లక్ష్మణ్, భార త్, రమేష్, సంతోష్, శశికళ, ప్రమీల, ఇందు, రాందాస్, గంగుబాయి, జంగు దేవి, సీతారాం, తిరుపతి, రుక్మాబాయి, దివ్య, లక్ష్మి, మాన్కు, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు చేయూత

లోక్ కల్యాణ్ మేళాలో రుణాలు
అక్టోబరు 2 వరకు కొనసాగనున్న ప్రక్రియ
మెప్మా అధికారులకు మార్గదర్శకాలు జారీ


మేళా నిర్వహిస్తున్న మెప్మా సిబ్బంది(ఫైల్)

కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వీధి వ్యాపారులకు చేయూతని చ్చేందుకు కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో మెప్మా ఆధ్వర్యంలో లోక్ కల్యాణ్ పేరిట రుణాలను అందించనుంది. ఈ మేరకు ఆయా మున్సిపాల్టీల్లో అధికారులు, సిబ్బంది ప్రక్రియను ప్రారంభించారు. అర్హుల జాబితాను తీసుకొని సంబంధిత దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. జిల్లాలో వీధి వ్యాపారులకు మేళాలు నిర్వహిస్తూ రుణాల మంజూరుకు కసరత్తు చేస్తున్నారు. వీధి వ్యాపారు లను ఎస్ఎస్‌జీ(స్వయం సహాయక సంఘాలు) ఏర్పా టు చేసి వారి ఆర్థిక బలోపేతానికి అధికారులు చర్య లు తీసుకుంటున్నారు. జిల్లాలో ఐదు వేల మందికి ఈ పథకం కింద అర్హత పొందే అవకాశాలున్నాయి. గతంలో కొవిడ్ సమయంలో వీధి వ్యాపారులకు ఆత్మ నిర్భర్ భారత్ కింద రుణాలు పంపిణీ చేశారు. అవి సత్ఫలితాలివ్వడంతో కేంద్ర ప్రభుత్వం వీరికి ఈ ఏడాది కూడా చిరు వ్యాపారులకు రుణాలు సకాలంలో అందించాలని లోక్ కల్యాణ్ పథకాన్ని ఏర్పాటు చేసింది.

వాయిదాలు సక్రమంగా చెల్లించిన వారికి..

గతంలో వాయిదాలు సక్రమంగా చెల్లించిన వారికి రుణ పరిమితిని పెంచారు. మొదటి విడతలో రూ.10 వేలు, ప్రస్తుతం రూ.15వేలు ఒక్కొక్కరికి ఇచ్చేందుకు, సకాలంలో మంచి రికవరి చేసిన వారికి రూ.20వేల వరకు కూడా రుణం అందించనున్నారు.

గతంలో రుణ పొంది చెల్లింపులు చక్కగా చేసిన వారికి రూ.50 వేల వరకు అందించేందుకు అధికారులు గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా వీధి వ్యాపారులకు రూ.20వేలు, రూ.50వేల పరిమితితో క్రెడిట్ కార్డులు కూడా ఇచ్చేం దుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

ఈ రుణాలతో పాటు కార్డులు కూడా చిరు వ్యాపారులకు మరింత దోహదపడుతాయి. ఐదేళ్ల కాలంలో అనేక మంది రుణాలు పొందిన కుటుంబాలు వాటిని సద్వినియోగం చేసుకు న్నారు. కాగా 15 రోజులుగా జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌న గర్‌లో లోక్ కల్యాణ్ పేరిట మేళాలు నిర్వహించి ఆసక్తి ఉన్న సభ్యులకు రుణాలు అందిస్తున్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి ఇదో అవకాశంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో లోక్ కల్యాణ్ పేరిట రుణాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ పథకంలో నిబంధనలు పరిశీలిస్తే వ్యాపారం చిన్న పరిధి కలిగి ఉండాల్సి ఉంటుంది. జీఎస్టీ లేదా వ్యాపార లైసెన్సు సంబంధిత రిజిస్ట్రేషన్ తప్పని సరి ఉంటుంది. పరిమితమైన ఆదాయంతో వ్యాపారం మొదలై ఒక నిర్దిష్ట టర్నోవర్‌ను పరిశీ లిస్తారు. దరఖాస్తును ఆన్‌లైన్ పోర్టు ద్వారా చేయాల్సి ఉంటుంది. వడ్డీ రహిత రుణాలిచ్చేందుకు ఈ పథక లక్ష్యం. పొందిన రుణం వ్యాపార విస్తరణ, మెరుగైన సౌకర్యాల కోసం వినియోగించాల్సి ఉంటుంది.

వీధి వ్యాపారులకు ఎంతగానో ఉపయోగం..

మోతీరాం, మెప్మా జిల్లా మిషన్ కోఆర్డినేటర్



వీధి వ్యాపారులకు రుణాలిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్ కల్యాణ్ పథకం అమలు చేసింది. వచ్చే నెల 2 వరకు ఈ దరఖాస్తులను స్వీకరించా ల్సి ఉంటుంది. రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు రుణం ఇచ్చే అవకాశాలున్నాయి. గతంలో తీసుకున్న రుణాలు, చెల్లించిన విధానాన్ని పరిశీలిస్తారు. జిల్లాలో ఐదు వేల మంది వ్యాపారులకు ఈ పథకం వర్తించనుంది. వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

కోతకు గురైన రోడ్డు

జైనూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉషేగాం నుంచి పాట్నాపూర్ వరకు ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైంది. ముఖ్యంగా కల్వర్టుల వద్ద మట్టి కొట్టుకొని పోవడంతో గుంత పడింది. దీంతో ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉసేగాం నుంచి పాట్నాపూర్, పానాపటార్, లేండిజాల, జండాగూడ, గూడామామడ, కర్ణంగూడ, బాబుల్‌గూడ తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుపై పలు చోట్ల గుంతలు పడడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అధికారులు ఈ రోడ్డు మీదుగా వెళుతున్న మరమ్మతులు చేపట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


పానాపటార్ కల్వర్టు వద్ద కోతకు గురైన రోడ్డు

ఇందిరానగర్‌లో నవరాత్రులకు ముస్తాబు


అలంకరణలో అమ్మవారు

రెబ్బెన, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళి దేవస్థానంలో సోమవారం నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. అమ్మవారి దర్శనానికి మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్‌నగర్, ఆదిలాబాద్, కరీంనగర్, భూపాలపల్లి, హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్ర జిల్లాల నుంచి భక్తులు వచ్చి మొక్కలు తీర్చుకుంటున్నారు. ఈ సారి నవరాత్రుల ప్రత్యేక పది సంవత్సరాలకు ఒకసారి వచ్చే నవరాత్రి ఉత్సవాలు కావడం విశేషం. ఏటా పది రోజుల పాటు ఉండగా, ఈ సారి మాత్రం 11 రోజులు నిర్వహించనున్నారు. దీని కారణం ఒకే తిథి రెండు రోజులు రావడమేనని పండితులు చెబుతున్నారు. మొదటి రోజు బాల త్రిపుర సుందరి, రెండోరోజూ రోజు గాయత్రీ దేవి, మూడో రోజు అన్నపూర్ణదేవి, నాల్గవ రోజు మహంకాలి, ఐదో రోజు లలిత త్రిపుర సుందరి దేవి ఆవతారంలో దర్శనం ఇవ్వనున్నారు. ఆరో రోజు మహాలక్ష్మీ, ఏడో రోజు మహా చండీ, ఎనిమిదివ రోజు మహా సరస్వ తి, తొమ్మిదో రోజు దుర్గాదేవి పదో రోజు మహిషాసుర మర్థిని, 11వ రోజు శాంత స్వరూపిణి శ్రీ రాజరాజేశ్వరిగా అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు తిరుపతిగౌడ్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు..



నవరాత్రి ఉత్సవాల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నాం. ఉదయం సా యంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహి స్తాం. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణం గా ఏర్పాట్లు చేస్తున్నాం.

- దేవర వినోద్, ఆలయ పూజారి

భార్య హత్య కేసులో భర్త అరెస్టు



మాట్లాడుతున్న సీఐ సంజయ్

రెబ్బెన, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన నారాయణపూర్‌లో శనివారం భార్యను హత్య చేసిన కేసులో భర్తను అరెస్టు చేసినట్టు సీఐ సంజయ్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నారాయణపూర్ గ్రామానికి చెందిన దంపతులు గజ్జల స్రవంతి, గజ్జల తిరుపతి మధ్య కొన్ని రోజులుగా కలహాలు జరుగుతున్నాయని అన్నారు. తిరుపతి మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. ఈ మేరకు భార్యను వదిలించుకోవాలని పథకం ప్రకారం శనివారం గొడ్డలితో దాడి చేయడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. హత్యకు ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకొని, మృతిరాలి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గజ్జల తిరుపతిని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. సమావేశంలో ఎస్సై వెంకటకృష్ణ, సిబ్బంది సందీప్, దుర్గేందర్, ఎస్.శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

26మంది ఆదివాసీ గిరిజనుల అరెస్టు

రిమాండ్‌కు తరలింపు



ఆదివాసీ గిరిజనులను అరెస్టు చేసిన అధికారులు

జన్నారం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కవ్వాల్ టైగర్‌జోన్‌లోని జన్నారం మండలం పాలగోరి అటవి ప్రాంతంలో అక్రమంగా గుడిసెలు వేసుకొని చెట్లు నరికిన 26 మంది ఆదివాసీలను పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ప్రాంతంలో ఇటీవల కొమురం భీం జిల్లా లింగాపూర్, సిర్పూర్ (యు), జైనూర్ మండలాలకు చెందిన ఆదివాసీలు చెట్లను నరికి గుడిసెలు వేసుకు న్నారు. వీరికి రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు, పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. అడవిని ఆక్రమిస్తే కేసులు పెడుతామని హెచ్చరించినా పట్టించుకో కపోవడంతో శనివారం రాత్రి 26 మందిని అరెస్టు చేసి ఆదివారం లక్సెట్టిపేట కోర్టులో ప్రవేశపెట్టారు. వీరికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో వారిని ఆదిలాబాద్ జైలుకు తరలించారు.

అడవిని ఆక్రమించినా, చెట్లు నరికినా చర్యలు..

కవ్వాల్‌టైగర్‌జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్‌లో చెట్లను నరికి, అటవిని ఆక్రమించినా చర్యలు తప్పవని ఎఫ్‌డీవో రామ్మోహన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో కొన్నాళ్లుగా సర్వే నెంబర్ 112లోని భూమిలో కొంత మంది ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన లింగాపూర్, సిర్పూర్(యు), జైనూర్ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ గిరిజనులు కొన్నాళ్లుగా చెట్లను నరికి గుడిసెలు వేసుకున్నారన్నారు. వారిని ఎంత వరకు కౌన్సెలింగ్ నిర్వహించిన పట్టించుకోగపోగా అటవిశాఖ అధికారులపై దాడులకు పాల్పడే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో పోలీసుశాఖ, రెవెన్యూశాఖ అధికారుల సహకారంతో కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. గతంలో సైతం 112 సర్వే నెంబర్‌లో 9600 ఎకరాలకుపైగా భూమి అటవిశాఖ పరిధిలో ఉండగా 2024లో గుడిసెలు తొలగించారని, మళ్లీ గత ఆగస్టు నెలలో ఆదివాసీ గిరిజనులు చేరుకొని చెట్లు నరికేశారని అన్నారు. పలుసార్లు అధికారులపై కారం చల్లి దాడికి దిగారని, ఈనేపథ్యంలోని మంచిర్యాల డీఎఫ్‌వో ఆదేశాల మేరకు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఆయన ఎఫ్ఆర్‌వో సుష్మ రావు, శ్రీధరాచారితో పాటు అటవీశాఖ సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఎఫ్‌డీవో రామ్మోహన్

కమీషన్ రాక కష్టాలు..



● ఐదు నెలలుగా వేచిచూస్తున్న రేషన్ డీలర్లు

రెబ్బెన, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్లకు ప్రతీ నెల సక్రమంగా కమీషన్ డబ్బులు అందడం లేదు. ఉచితంగా బియ్యం పంపిణీ చేసి ప్రజల కడుపు నింపుతున్న రేషన్ డీలర్లు పడరాని పాట్లు పడుతున్నారు. నెల నెలా కమీషన్ రాకపోవడంతో ఆర్థికంగా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఐదు నెలలుగా కమీషన్ చేతికి అందక పోవటంతో ఇబ్బందులు పడుతున్నారు. పంపిణీ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్నా, తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ వారి పట్టింపు లేని తనం డీలర్లకు శాపంగా మారింది. దుకాణం అద్దెలు, హమాలీ, కూలీ డబ్బులతో పాటు సొంతంగా కుటుంబాన్ని నెట్టుకొచ్చేందుకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు డీలర్లు వాపోతున్నారు. జిల్లాలో మొత్తం 314 రేషన్ డీలర్లు ఉన్నాయి. వీరికి గత ఐదు నెలల నుంచి కమీషన్ రాలేదు.

డీలర్‌కు క్వింటాలుకు ప్రభుత్వాలు రూ.140 చెల్లిస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ విడుదల చేసింది. కానీ కేంద్రం నుంచి ఇప్పటికీ విడుదల కాలేదు. జూన్ నెలలో ఒకేసారి మూడు నెలల కోటాను ఆగస్టు పంపిణీ చేయగా, ఇప్పుడు కొత్త కార్డు దారులకు కూడా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి నెల కమీషన్ రావాలంటే తహసీల్దార్ డీలర్లు ఎంత బియ్యం విక్రయించారో ధ్రువీకరిస్తూ జిల్లా పౌరసరఫరా శాఖ కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. వారు కమిషనర్ కార్యాలయానికి పంపాలినే మెలిక కూడా కమీషన్ విడుదలలో జాప్యంఅవుతన్నట్టు డీలర్లు చెబుతున్నారు. తమకు నెల నెలా కమీషన్ వస్తే అద్దె చెల్లింపు, కూలీల ఖర్చులు ఇచ్చేందుకు సౌలభ్యంగా ఉంటుందని పలువురు చెబుతున్నారు. ఐదునెలల నుంచి కమీషన్ రాకపోవటంతో చాలాకష్టాలు ఎదుర్కొవాల్సి వస్తోందని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రేషన్‌డీలర్లు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..

-జానకి రాం, డీలర్, నంబాల



ఐదు నెలల నుంచి కమిషన్ రావడం లేదు. దీంతో ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నాం. ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకంగా పని చేసే డీలర్ల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా ఉంది. అద్దె, కూలీల ఖర్చులు చెల్లింపులు కష్టంగా ఉంది. అధికారులు స్పందించి తమకు కమీషన్ నెలనెలా అందేలా చర్యలు తీసుకోవాలి.

ఐదు నెలలుగా అందడం లేదు..

-రాజమణి, డీలర్, రెబ్బెన



కమీషన్ ఐదు నెలలుగా అందడం లేదు. అధికారుల దృష్టికి ఈ సమస్యను కూడా తీసుకెళ్లాం. కమీషన్ అందకపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తమ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

పిడుగు పాటుకు గేదె మృతి



మృతి చెందిన గేదె

రెబ్బెన, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన గంగాపూర్‌ని యాదగిరి శ్రీశైలంకు సంబంధించిన గేదె నీలగిరి వద్ద ఆదివారం పిడుగు పడి అక్కకడిక్కడే మృతి చెందింది. దీని విలువ రూ.50వేల వరకు ఉంటుందని, అధికారులు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరాడు.

రెండు రోజుల పాటు నీటి సరఫరాకు అంతరాయం

వాంకిడి, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని మానిక్‌గూడ వద్ద 115 ఎంఎల్‌డీ డబ్ల్యూటీపీ వద్ద పైపులైన్ మరమ్మతులు, క్లియర్ వాటర్ పంప్ హౌజ్ మోటార్ల మరమ్మతుల కారణంగా సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ ఈఈ రాకేష్‌బాబు తెలిపారు. మరమ్మతుల నేపథ్యంలో ఆసిఫాబాద్, వాంకిడి, రెబ్బెన, సిర్పూర్, బెల్లంపల్లి నియోజక వర్గాలకు నీటిని సరఫరా నిలిపి వేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



ఆసిఫాబాద్‌లో నివాళులు అర్పిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆ సంఘం నాయకులు కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు అంజనేయులు, శ్రీకాంత్, ఎ.శ్రీకాంత్, లింగయ్య, మంగ, పుష్పలత, సునీత, క్రాంతి, రేవతి, లావణ్య, శైలేందర్, సురేష్, శ్రీనివాస్, మోహన్, ధర్మయ్య, మధుకర్, తిరుపతి, మోహన్, లక్ష్మీనారాయణ, రమేష్, రవీందర్, తిరుపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధతి సందర్భంగా ఆయన చిత్రపటానికి లక్ష్మణ్ సేవా సదన్ చైర్మన్ అవినాష్, కార్యదర్శి మడావి దౌలత్‌లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు సతీష్, రాకేష్, మొండయ్య, సాయి, నారాయణ, గణేష్, అనిల్, దాదాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్,(ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పద్మశాలి భవన్‌లో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం పద్మశాలి భవన కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిందం చంద్రయ్య, గుళ్లపల్లి ఆనంద్, రాపెల్లి సదానందం, గుళ్లపల్లి నాగేశ్వర్ రావు, గడదాసు మల్లయ్య, దోమల సురవర్ధన్, అవదూత శ్రీనివాస్, వెంకన్న, శంకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన (ఆంధ్రజ్యోతి): రెబ్బెనలో గోలేటి పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆచార్య కొంచ్చి లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఎనలేని సేవలు చేసినట్టు తెలిపారు. కార్యక్ర మంలో గోలేటి పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గుండేటి వీర స్వామి, ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, కోశాధికారి మారిన చందర్, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కైలాసం, శ్రీపతి, బోగ రవీందర్, శ్రీనివాస్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తిరుపతి, వెంకటేష్, ఎస్.వెంకటేశం, గణేష్, జనార్ధన్, శంకర్, శ్రీకాంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



వాంకిడిలో నివాళులు అర్పిస్తున్న లక్ష్మణ్ సేవా సదన్ సభ్యులు



కాగజ్‌నగర్‌లో పాల్గొన్న నాయకులు



బెజ్జూరులో నివాళులు అర్పిస్తున్న నాయకులు

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు



ముస్తాబైన వేంకటేశ్వర ఆలయం

సిర్పూర్(టి), సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నుంచి నిర్వహించే వేంకటేశ్వ ర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఆలయాన్ని రంగులతో అందంగా తీర్చిదిద్దారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయం లో ప్రత్యేక పూజలతో పాటు స్వామి వారిని రోజుకో వాహ నంపై ఊరేగింపు నిర్వహించ న్నామని ఆలయ అర్చకుడు సత్యనారాయణ శర్మ తెలిపారు. సోమవారం పల్లకీ సేవ, 23న కల్పవృక్ష వాహన సేవ, 24న సూర్యప్రభ వాహన సేవ, 25న హంస వాహన సేవ, 26న శేషవాహన సేవ, 28న ఆశ్వ వాహన సేవ, 29న గజవాహనం, 30న సింహ వాహనం, అక్టోబరు 1న గరుడ వాహన సేవ నిర్వహించనున్నామని తెలిపారు. చివరి రోజు 2వ తేదీ విజయ దశమిని పురస్కరించుకుని రథోత్సవం, స్వామి వారి కల్యాణం ఉంటుందని తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణాలు నిలుపాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సీతారాం

రెబ్బెన, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేసి ప్రాణాలు నిలుపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం అన్నారు. రెబ్బెన గోలేటిలో సేవా లాల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయాల్లో రోగులకు ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. కార్యక్ర మంలో సీఐ సంజయ్, గ్రామ పెద్దలు బలరాం నాయక్, దుస్సా నాయక్, రాజునాయక్, బాపురావు, ఆత్మరాం సేవాలాల్ చారిటు బల్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం



మాట్లాడుతున్న ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ

మందమర్రిటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యో తి): సింగరేణి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తా మని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మందమర్రిలో ఆయన సమావే శంలో మాట్లాడుతూ తమ యూనియన్‌ను విమర్శించే అర్హత ఎవరికి లేదన్నారు. సింగరేణిలో గత ఎన్నికల ముందు ఉద్యోగుల మారు పేర్లు మార్పిస్తామని, సొంతింటి పథకం, ఇన్‌కంట్యాక్స్ రద్దు కోసం కృషి చేస్తున్నామని, ఇందుకోసం తమ ఎమ్మెల్యే సాంబశివరావు, నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కు మార్‌లు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంముగిసినా లాభాల వాటా ఇప్పించ డంలో ఐఎన్‌టీయూసీ విఫలమైందన్నారు. సింగరేణిలో ఆదరణ కోల్పోయిన సంఘాలే తమను విమర్శిస్తున్నాయని, వాటిని తాము పట్టించుకోమన్నారు. సింగరేణి ఉన్నంతకాలంగా తమ యూనియన్ కార్మికులకు అండగా ఉంటుందని, హక్కుల సాధన కోసం కృషి చేస్తుందని తెలిపారు. సమావేశంలో నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, సోంశెట్టి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

పెంచికలపేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లోడ్పల్లి గ్రామ సమీపంలో బొక్కివాగు బ్రిడ్జి వద్ద నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఎల్కపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ను అటవీ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది వాగు వద్దకు చేరుకుని ట్రాక్టర్‌ను పట్టుకుని రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాడిలో బీట్ అధికారి స్వర్ణలత, సతీష్, డ్రైవర్ వాజీద్ పాల్గొన్నారు.

కార్మిక క్షేత్రానికి కల్వకుంట్ల కవిత రాక

- రేపు శ్రీరాంపూర్‌లో బతుకమ్మ వేడుకలు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం కార్మిక క్షేత్రానికి రానున్నారు. శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించనుండగా, విజయవంతానికి హెచ్ఎంఎస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా పనిచేసిన ఆమె ను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆ తరువాత ఎమ్మెల్సీ, బీఆర్ఎస్‌లకు రాజీనామా చేశారు. ఈ మేరకు ఈ మేరకు జాగృతి అధ్యక్షురాలు కవిత, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి రియాజ్ అహ్మద్ ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా గత నెలలో నిర్వహించిన హెచ్ఎంఎస్ కేంద్ర సమావేశంలో కల్వకుంట్ల కవితను గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. ఈ తరుణంలో హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన శ్రీరాంపూర్ ఏరియాలో బతుకమ్మ వేడుకలు ఏర్పాటు చేశారు. సంబరాలకు కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలు, యువతులుపెద్ద సంఖ్యలో తరలిరావాలని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి కోరారు.

నేడు దసరా అడ్వాన్స్ చెల్లింపు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులకు దసరా అడ్వాన్స్ రూ. 25 వేలు సోమవారం యాజమాన్యం చెల్లించనుంది. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులందరి ఖాతాల్లో అడ్వాన్స్ జమ చేయనుంది. దీనికి సంబంధించి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయనుంది. దసరా పండగ నేపధ్యంలో యాజమాన్యం ఈ అడ్వాన్స్ చెల్లించనుంది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కెరమెరి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కెరమెరి సబ్ స్టేషన్ పరిధిలోని 33కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నర్సయ్య ఆశయాల సాధనకు పాటుపడాలి



నివాళులు అర్పిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సీపీఐ నాయకుడు పుచ్చకాయల నర్సయ్య కార్మిక పక్షపాతి అని ఆ పార్టీ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్, లింగం రవి అన్నారు. నర్సయ్య వర్ధంతి సందర్భంగా శ్రీరాంపూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, నర్సయ్య కార్మిక నాయకుడిగా, తతాళ్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కార్మికులకు, ప్రజలకు సేవలందించారని అన్నారు. అనేక పోరాటాల ద్వారా ఆర్‌కే 6 గుడిసెల ఏర్పాటుకు కారణమయ్యారని అన్నారు. ప్రజలకు విద్యుత్, తాగునీరు అందించకుండా సింగరేణి ఇబ్బందులకు గురిచేస్తుంటే ఆయన ముందుండి సంప్రదింపుల ద్వారా వసతులు కల్పించారన్నారు. ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న ఆయనను కొందరు అనాలోచిత కారణాలతో 1994 సెప్టెంబరు 21న కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది సీపీఐ నాయకులు నస్పూర్ గ్రామ పంచాయతీలో ఎంపీటీసీలుగా, వార్డు సభ్యులుగా విజయం సాధించారని గుర్తు చేసుకున్నారు. రానున్న కాలంలో సైతం తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పూజారి రామన్న, జిల్లా సమితి సభ్యుడు షేక్ బాజీసైదా, నాయకులు బొడ్డు లచ్చన్న, కొత్తపల్లి మహేష్, లింగమూర్తి, పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మిక ఉద్యమ నేత అమరజీవి పుచ్చకాయల నర్సయ్య చిరస్మరణీయుడని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా అన్నారు. నర్సయ్య 31వ వర్ధంతిని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఇతర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను పట్టించుకోని బెల్లంపల్లి ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎంసీపీఐయూ నాయకులు

బెల్లంపల్లి, సెప్టెంబరు21(ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఎమ్మెల్యే ప్రజా సమస్యలను, ప్రజలను పట్టించుకోవడం లేదని ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంసీపీఐయు కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయించారు కాని బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయించకపోవడం సరైంది కాదన్నారు. పట్టణ ప్రజలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారా అని ప్రశ్నించారు. పట్టణ ప్రజలు సైతం ఓట్లు వేసి గెలిపించారని, పట్టణంలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమం పేరుతో ప్రజలను ఆశ చూపారే తప్ప ఇంత వరకు ఇందిమరమ్మ ఇండ్లు కేటాయించకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే ఎమ్మెల్యే వినోద్ స్పందించి పట్టణంలోని 34వ వార్డుల ప్రజలకు పార్టీలకు అతీతంగా అర్హులైనవారందరికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రమేశ్, మండల కార్యదర్శి సతీష్, రాములు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నెన్నెల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. మండల కేంద్రంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి 22 మందికి మంజూరైన రూ.7,13,800ల విలువగల చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యం పాలై చికిత్స కోసం చేసిన ఖర్చులు చెల్లించాలని వారు దరఖాస్తు చేసుకోగా వారికి సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు మంజూరయ్యాయి. వైద్యం కోసం వేల రూపాయలు ఖర్చు చేసుకున్న బాధిత కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగ పడుతుందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గట్టు మల్లేష్, మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్‌గౌడ్, నాయకులు గురునాథం మల్లాగౌడ్, సంధ్య, సాంబ మూర్తిగౌడ్, పెంటాగౌడ్, ఎల్క నరేష్, మిట్ట కిరణ్, దుర్గం గోపి, తోట రాజు, మెండె తిరుపతి, గన్న సతీష్, దడంగి పవన్, సాయి, సీతారాం పాల్గొన్నారు.

పత్తి పంటను ధ్వంసం చేసిన
అటవీ అధికారులపై కేసులు నమోదు చేయాలి

వేమనపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీలు ఎంతో కష్టపడి వేసుకున్న పత్తి పంటలను నాశనం చేసిన అటవీ శాఖ అధికారులపై కేసు నమోదు చేసి విధుల నుంచి తొలగించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం పేర్కొన్నారు. ఆదివారం కల్లెంపల్లి గ్రామంలో అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేసిన పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని కల్లెంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీలైన సిడాం లక్ష్మణ్, సిడాం సమ్మయ్య, ఆలం శ్రీనివాస్‌ల పంటలను ఫారెస్టు బీట్ ఆఫీసర్ సాగర్, అటవీ శాఖ సిబ్బందితో కలిసి ఎవరు లేని సమయంలో పంటలను ధ్వంసం చేశారని ఇది హేయమైన చర్య అన్నారు. ఆదివాసీల పంటలను అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేయడానికి ఇక్కడి పాలకులే కారణమన్నారు. అటవీ శాఖ అధికారులు ఆదివాసీలపై ఇంత కర్కశంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఆదివాసీల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులుకు ఆదివాసీలు అంటే పట్టింపు లేకుండా పోయిందన్నారు. ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండించి ఆదివాసీలకు న్యాయం చేయకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తయ్య, శ్రీనివాస్, సుశీల, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

చిన్నారి వైద్య ఖర్చులకు భరోసా..



ఖర్చులకు ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దండేపల్లి సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఆల్లీపూర్ గ్రామానికి చెందిన లింగాల దివ్య-మల్లేష్ దంపతుల కూతురు శాన్వి వైద్యానికి కాంగ్రెస్ శ్రేణులు అండగా నిలిచారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగరరావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వాట్సప్ గ్రూప్ ద్వారా పోగుచేసిన రూ.53 వేల ఆర్థిక సాయాన్ని వారికి అందజేశారు. ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రేమ్‌చందు, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, నవీన్, నాయకులు నవీన్, సతీష్ లక్ష్మినారాయణ, వెంగల్‌రావు, అశోక్, చిరంజీవి, రాకేష్, రాజన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొరం అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

భీమారం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం భీమారం కొత్త చెరువు సమీపంలో జేసీబీ సహాయంతో ట్రాక్టర్లలో మొరం నింపి తరలిస్తున్నారనే సమాచారం మేరకు చెరువు వద్దకు చేరుకోగా అప్పటికే కొన్ని ట్రాక్టర్లు, జేసీబీ పారిపోగా, ఒక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా, అనుమతులు లేకుండా మొరం, ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాక్టర్‌లు వెళ్తుండడంతో రోడ్డంతా అధ్వానంగా మారుతుందని రైతులు జేసీబీ యాజమానికి ఫోన్ చేయగా దురుసు సమాధానం ఇచ్చాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

తాండూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఆదివారం పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడాల రాజేశం, మద్దికుంట రాంచందర్, కామినేని శ్రీనివాస్, సత్యనారాయణ, సంతోష్, నాగరాజు, అనిల్, తిరుపతి, అంజన్న, సత్యం, సుధాకర్, లక్ష్మయ్య, చంద్రశేఖర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూపులు..

- సమ్మె చేసినా పరిష్కారం కాని సమస్యలు
- చాలీ చాలని వేతనాలతో సమగ్ర శిక్షా ఉద్యోగుల ఇబ్బందులు



సమస్యలు పరిష్కరించాలని మంచి ర్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట దీక్షలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు(ఫైల్)

భీమారం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : విద్యా శాఖలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు ఆశా, నిరాశలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉద్యోగాలు క్రమబద్ధీకరణకు నోటచుకోవడం లేదని, శ్రమకు తగ్గ వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు పర్చడం లేదని, శ్రమకు తగిన వేతనాలు అందడం లేదని వాపోతున్నారు. విద్యాశాఖ అభివృద్ధికి కృషి చేస్తున్నా, ప్రజలకు అందించే సంక్షేమఫలాల్లో సైతం, ఎన్నికల విధులు, ఇతర విధులు నిర్వర్తిస్తున్నా తమను రెగ్యులర్ చేయడంలో ప్రభుత్వాలు అలసత్వం చేయడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి గత సంవత్సరం సమ్మె దీక్షలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు.

● జిల్లా వ్యాప్తంగా 548 మంది ఉద్యోగులు

జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాల్లో క్లస్టర్ రీసోర్స్ పర్సన్, మండల విద్యావనరుల కేంద్రంలో మండల ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఆపరేటర్, క్లర్కు కం కంప్యూటర్ ఆపరేటర్, భవిత కేంద్రాల్లో ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ పర్సన్, పాఠశాలల్లో పీటీఐలు, కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీఆర్‌టీలు, సీఆర్‌టీలు, అకౌంటెంట్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఏఎన్ఎంలు మొత్తం 548 మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు ఉన్నారు. కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపించే యుడైస్, మధ్యాహ్న భోజనం పథకం నివేదికల తయారీలో సమగ్ర శిక్షా ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు. బియ్యం పంపిణీ, పాఠశాల బయట ఉన్న విద్యార్థులను గుర్తించడం వంటి పనులు ఈ ఉద్యోగులే నిర్వహిస్తుంటారు.

● క్షేత్రస్థాయిలో కీలక పాత్ర

సమగ్ర శిక్ష ఉద్యోగులు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అకౌంటెంట్లు, ఏఎన్ఎంలు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, మండల స్థాయిలో సీఆర్‌పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఈఆర్‌పీలు, వ్యాయామ, ఒకేషనల్ ఉపాధ్యాయులు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, నైట్ వాచ్‌మెన్, సిస్టం ఎనలిస్టులు, డీఎల్ఎంటీ మెసెంజర్లు, మోడల్ స్కూళ్లలో పనిచే వార్డెన్‌లు, ఆపరేటర్‌లు, కేర్ టేకర్‌లు కూడా సమగ్ర శిక్షా పరిధిలోకి వస్తారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సంక్షేమపథకాలు, మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు కావడంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం బియ్యం సరఫరా, ఉపాధ్యాయుల హాజరు నమోదు, ఆన్‌లైన్‌లో విద్యార్థుల నమోదు, బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడం వంటి పనులను నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు సెలవు పెట్టినప్పుడు విద్యను అందిస్తారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ల సాధన కోసం గత డిసెంబరు 6నుంచి జనవరి 7 వరకు సమ్మె చేశారు. సమ్మె విరమణ సమయంలో పేస్కేల్ అమలుపై మూడు నెలల్లో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ఏర్పాటు చేస్తామని సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రులు హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు హామీలను అమలు చేయలేదు. హక్కులసాధన కోసం గత15 ఏళ్లుగా పోరాటాలు చేస్తూనే ఉన్నారు. కొత్త ప్రభు త్వం వచ్చిన తర్వాత కూడా తమ సమస్యలను పట్టిం చుకోవడం లేదని సమగ్ర శిక్ష ఉద్యోగులు వాపోతున్నారు.

కుటుంబాల పోషణకు ఇక్కట్లు..

పెరుగుతున్న నిత్యవసరాలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో కుటుంబాల పోషణకు అవస్థలు పడుతున్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా వచ్చేవేతనాల్లో కనీస అవసరాలు తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు.

సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి..

- ఉగ్గె రమేష్, సీఆర్‌పీ, దండేపల్లి మండలం

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను సీఎం అ మలు చేయాలి. నిత్యం విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే సమగ్ర శిక్ష ఉ ద్యోగులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. చాలీ చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కుటుంబాల పోషణకు అప్పులు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం వెంటనే తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానం వేతనం అందించాలి. సమ్మె చేస్తున్న సమ యంలో ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ప్రతి ఉద్యోగికి రూ. 10 లక్షల బీ మా, రూ. 5లక్షల ఆరోగ్య బీమా కల్పించాలి.

ఇప్పటికైనా తమను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. వేతనాలు పెంచాలని, 61 ఏళ్లు నిండిన ఉద్యోగులకు రూ. 20 లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్ అందించాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ. 15 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్‌చేస్తున్నారు.

పోడు కష్టాలు తీరేదెప్పుడో..?

(5వ పేజీ తరువాయి)

ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇస్తానని హామీ ఇచ్చింది. అయితే రెండేళ్లు గడుస్తున్నా ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో ఆదివాసీ రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు.

● కేసుల్లో ఇరుక్కుంటున్న మహిళలు...

ప్రతియేటా వర్షాకాలం ప్రారంభం కాగానే అడవుల సమీపంలో నివసించే ఆదివాసీలు పోడు వ్యవసాయం కోసం ప్రయత్నిస్తుంటారు. ఈక్రమంలో అడవుల్లో చెట్లు, పొదలను తొలగిస్తూ భూమిని చదును చేసుకుంటారు. అటవీ ప్రాంతం కావడంతో పోడు వ్యవసాయం కోసం ఆదివాసీలు చేస్తున్న ప్రయత్నాలను అధికారులు అడ్డుకుంటున్నారు. ఈక్రమంలో అధికారులకు, ఆదివాసీలకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. అధికారులు తమ వద్దకు రాకుండా ఆదివాసీలు సైతం ప్రతిఘటిస్తున్నారు. కర్రలు, కారం పొడితో ఎదురుదాడికి దిగుతున్నారు. దీంతో కేసుల్లో ఇరుక్కొని జైలు పాలవుతున్నారు. 2022 జూలై 8వ తేదీన జిల్లాలోని దండేపల్లి మండలం మాకులపేట పంచాయతీ పరిధిలోని కోయపోశగూడలో ఇరువర్గాల మధ్య తీవ్రవాగ్వాదం జరిగింది. రెండు రోజులపాటు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వర్షాకాలం కావడంతో తల దాచుకునేందుకు ఆదివాసీలు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక గుడిసెలు అటవీ భూముల్లో ఉన్నాయనే కారణంతో అక్కడికి చేరుకున్న అటవీశాఖ అధికారులు పోలీసుల సహకారంతో వాటిని తొలగించేందుకు ప్రయత్నించగా ఆదివాసీ మహిళలు ప్రతిఘటిస్తూ అడ్డుకున్నారు. మరునాడు గుడిసెలను తొలగించేందుకు దాదాపు మూడు వందల మంది ఫారెస్టు, పోలీసు అధికారులు తమ సిబ్బందితో గూడేన్ని రోప్ పార్టీలతో చుట్టుముట్టారు. గుడిసెలను తొలగించే క్రమంలో అడ్డు వచ్చిన మహిళలను ఈడ్చివేయడంతో కోపోద్రిక్తులైన మహిళలు అధికారులతో ఘర్షణకు దిగారు. అధికారు లను అడ్డుకునేందుకు ఆదివాసీ మహిళలు వారిపై ఎదురు దాడికి దిగారు. కారంపొడి, కర్రలు చేతబూని తిరగ బడ్డారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో మహిళలను అరెస్టు చేసి తాళ్లపేట అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. అనంతరం లక్షెట్టిపేట కోర్టులో హాజరు పర్చగా 12 మంది మహిళలకు న్యాయ మూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. ఆ తరువాత కూడా ప్రతియేటా వర్షాకాలంలో ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ నెల 13న జిల్లాలోని దండేపల్లి మండలం దమ్మనగూడ, మామిడి పల్లిలో కూడా పోడు వివాదం నెలకొనగా, అధికారులకు అడ్డు వచ్చిన 13 మంది మహిళలను అరెస్టు చేశారు.

నేడు మూడు మండలాల్లో విద్యుత్ అంతరాయం

బెల్లంపల్లి, సెప్టెంబరు21 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి, భీమిని, నెన్నెల మండలాల్లో సోమవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని బెల్లంపల్లి విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ డి. రాజన్న తెలిపారు. కన్నెపల్లి 33 కేవీ ఫీడర్‌పై లైన్ మెయింటనెన్స్ పనుల నిమిత్తం కన్నెపల్లి, భీమిని, జనకపూర్, నాయకంపేట్, నెన్నెల, లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

నీటి సరఫరాకు..

తాండూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ మాణిక్ గూడ వద్ద మోటార్ పంప్‌హౌజ్ మరమ్మతుల కారణంగా ఈ నెల 22వ తేదీన ఉదయం 5 గంటల నుంచి 23వ తేదీన రాత్రి 11 గంటల వరకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈఈ రాకేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు ఆసిఫాబాద్, వాంకిడి, రెబ్బెన, సిర్పూర్‌లకు నీటి సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

దుబ్బగూడెం విద్యార్థినికి మెడికల్ సీటు

కాసిపేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కాసిపేట మండలంలోని దుబ్బగూడెంకు చెందిన సింగరావు తనూజకు హైద్రాబాద్ ఉస్మానియా కాలేజీలో ఉచితంగా మెడికల్ సీటు వచ్చింది. ఇటీవల జరిగిన నీట్ పరీక్షలో 475 మార్కులు సాధించగా మంచి ర్యాంకు వచ్చింది. దీంతో హైద్రాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఉచిత సీటు దక్కింది. తనూజ తండ్రి రఘుపతి సాధారణ మెకానిక్ కాగా కూతురును చదువులో ప్రోత్సహించాడు. తనూజ కష్టపడి చదివి మెడికల్ కాలేజీలో సీటు సాధించడం పట్ల కుటుంబీకులు, బంధువులు, స్థానికులు అభినందించారు.

బతుకమ్మ ఘాట్‌ల వద్ద పారిశుధ్య పనులు



మందమర్రిలో బతుకమ్మ ఘాట్ వద్ద పనులు చేయిస్తున్న మున్సిపల్ కమీషనర్

మందమర్రిటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బతుక మ్మ ఘాట్‌ల వద్ద మున్సిపల్ కమిషనర్ రాజలింగు ప్రత్యేక పారిశుధ్య పనులను చేయించారు. సిబ్బందితో ఘాట్‌ల వద్ద పిచ్చి మొక్కలు, చెత్తా చెదారంతీయించి శుభ్రం చేయించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి వివే క్‌వెంకటస్వామి ఆదేశాల మేరకు బతుకమ్మ ఘాట్‌ల వద్ద పనులు చేపట్టామన్నారు. విద్యుత్ దీపాలను అమర్చామన్నారు. బతుకమ్మ పూర్తయ్యేంత వరకు ఘాట్‌ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను నిర్వహిస్తామన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి ఆర్థిక సాయం

దండేపల్లి సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం ఆల్లీపూర్ గ్రామానికి లింగాల దివ్య-మల్లేష్ దంపతులకూతురు శాన్వి అనే చిన్నారికి కొంతకాలంగా గుండె వ్యాధి, తాలసేమి వ్యాధితో భాధ పడుతుంది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకునే స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌రావు స్పందించి రూ 5వేల ఆర్థికసాయం పంపించారు. వీటిన్ని ఆదివారం మండల మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్ కుమార్ శాన్వి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యు లకు అందజేశారు.

శరన్నవరాత్రోత్సవాలకు వేళాయె..

ముస్తాబైన మండపాలు
కొలువుదీరనున్న దుర్గామాత

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి పర్వదినం సందర్భంగా శరన్నవరాత్రులకు మండపాలను ముస్తాబు చేశారు. అమ్మవారి విగ్రహాలను మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం వేంపల్లిలో తయారు చేస్తున్నారు. పర్యావరణానికి హాని కలగకుండా కృత్రిమ రంగులను ఉపయోగిస్తున్నారు. జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి విగ్రహాలను కొనుగోలు చేసేందుకు ఇక్కడకు వస్తుంటారు. రిటేల్ కాకుండా హోల్ సేల్‌లో కూడా పెద్ద మొత్తంలో విగ్రహాలను విక్రయిస్తుంటారు. 45 ఏళ్ల నుంచి ఇదే వృత్తిలో వీరి కుటుంబం నిమగ్నమవడం విశేషం. ఇక్కడ సుమారు 200 విగ్రహాల వరకు అమ్ముడుపోతుంటాయి. ఒక్కో విగ్రహానికి 4 వేల నుంచి 40 వేల వరకు ఖరీదు ఉంటుంది. మూడు ఫీట్ల విగ్రహం నుంచి 15 ఫీట్ల విగ్రహాలను తయారు చేయడం వీరి ప్రత్యేకత.



మంచిర్యాలలో ముస్తాబైన అమ్మవారి మండపం

నిరుపేదకు వైద్యం కోసం ఆర్థిక సాయం

నెన్నెల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే తాహతు లేని నిరుపేదకు దాతలు అండగా నిలిచారు. విరాళాలు సేకరించి రూ. 13,500ల నగదు ఆదివారం బాధితుడికి అందజేశారు. గంగారం గ్రామానికి చెందిన లింగంపల్లి అంకయ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. దీనికి తోడు కిడ్నీల్లో సమస్యతో శరీరమంతా వాపు వచ్చింది. హైదరాబాదుకు వెళ్లగా వైద్యం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పారు. విషయం తెలుసుకున్న కోవిడ్ వలంటీర్స్ వ్యవస్థాపకులు జలంపల్లి శ్రీనివాస్ సామాజిక మాధ్యమాల ద్వారా విరాళాలు సేకరించారు. జమ చేసిన మొత్తాన్ని బాధితుడికి అందజేశారు. ఆరోగ్యశ్రీలోచికిత్స అందేలా చూస్తామని, తాము అందజేసిన డబ్బులు ఇతర ఖర్చులకు ఉపయోగపడతాయని వలంటీర్స్ పేర్కొన్నారు.

రేపు శ్రీరాంపూర్‌లో బతుకమ్మ సంబరాలు..

హాజరుకానున్న ఎమ్మెల్సీ కవిత

● తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి




మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి

నస్పూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం బతుకమ్మ సంబరాలు నస్పూర్ పట్టణం శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి తెలిపారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జాగృతి, సింగరేణి జాగృతి, హెచ్ఎంఎస్ యూనియన్ సంయుక్తంగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో నిర్వహించే మహా బతుకమ్మ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత హాజరు కానున్నరని పెర్కొన్నారు. దేశ విదేశాల్లో తెలంగాణ సంస్కృతిని, బతుకమ్మ విశిష్టతను చాటి చెప్పి, తెలంగాణ ఉద్యమంలో ఉత్సాహం, ప్రోత్సాహం అందించిందన్నారు. శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియం మైదానంలో జరిగే మహా బతుకమ్మ వేడుకలకు హాజరవుతున్నారన్నారు. నస్పూర్, శ్రీరాంపూర్ ప్రాంతాల మహిళలు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నవీన చారి కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి, సింగరేణి జాగృతి నాయకులు సంపత్ గౌడ్, వెంకటేష్, ప్రశాంత్, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్, మేడి శేఖర్, వంశీ, కందుల ప్రశాంత్, మౌనిక్, వినయ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు

పట్టించుకోని అధికారులు



రోడ్డు నిర్మాణానికి వాడుతున్న నాసిరకం ఇసుక



గుండ్లపాడ్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు

కాసిపేట, సెప్టెంబరు 21 (ఆంధ్ర జ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్లను ఆధునీకరించి మెరుగైన రహదారి సౌకర్యాలను కల్పిం చేందుకు ప్రభుత్వం లక్షల రూపా యలను ఖర్చు చేస్తుంది. కానీ గుత్తే దారుల ధన దాహం, అధికారుల పర్య వేక్షణ లోపంతో సీసీ రోడ్ల నిర్మాణాలు మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపో తున్నా యి. ముత్యంపల్లి పంచాయతీ పరిధిలోని గుండ్లపాడ్‌లోనిర్మిస్తున్న సీసీ రోడ్డును నాసిరకంగా నిర్మించడంతో స్థానికులు అభ్యంతరం చెప్పారు. అయినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీఎం ఎఫ్‌టీ నిధులు రూ. 5 లక్షలతో పెంద్రం నాగు ఇంటి నుంచి గుండ్లపాడ్ ఆర్అండ్‌బీ రోడ్డువరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఇందులో రెండు రకాల ఇసుకను వాడడంతోపాటు కంకర పౌడర్‌ను కలుపుతున్నారు. దీని వల్ల సీసీ రోడ్డు పనులు నాసిరకంగా ఉంటున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి నాణ్యతగా సీసీ రోడ్డు పనులు చేప ట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

జన్నారం,సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించిన దాముక కమలాకర్‌ను ఒకే పాఠశాలలోచదివిన చిన్ననాటి బాల్యమిత్రులు ఆదివారం జన్నారం మండలకేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాడి శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, టీజీసీజీటీఏ రాష్ట్ర సెక్రటరీ బండ్ర లక్ష్మణరావు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రేణి రాజయ్య, పీడీ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భుక్య మోహన్ నాయక్, నేషనల్ హెల్త్‌మిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ముస్తఫా, సీనియర్ జర్నలిస్టు మంచిర్యాల జిల్లా జాడి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఉన్నతమైనదని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మానవ వికాస వేదిక కేంద్ర సహాయ కార్యదర్శి హనుమంత రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చార్వక హాల్లో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మనువాద అధ్యయన తరగతుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతి భాపూలే, పెరియార్ సేవలను విశ్లేశించారు. ప్రజలకోసం వారు జీవితాలను త్యాగం చేశారని, వారి వల్లే బడుగు బలహీనవర్గాల ప్రజలు అబివృద్ధి చెందారని, నేడు మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి అన్నిరంపుల్లో రాణిస్తున్నారన్నారు. మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహనా కల్పించి, వాటి నిర్మూళనకు మన రాష్ట్రంలో ప్రత్యేక చట్టం తీసుకు రావాలని కోరారు. సమావేశంలో మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ భాస్కర్, కేంద్ర నాయకులు సాంబ శివరావు, గౌతమ్, పోచన్నరంగు రాజేశం పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కోయపోశగూడలో మూడేళ్ల క్రితం ఆదివాసీ మహిళలను తరలిస్తున్న అటవీ సిబ్బంది (ఫైల్)



పోడు కష్టాలు తీరేదెప్పుడో..?

- అటకెక్కిన ప్రభుత్వ హామీ
- దశాబ్ధాలుగా హక్కుల కోసం ఆదివాసీల ఎదురుచూపు
- అటవీ భూముల్లోకి వెళ్తే తరుముతున్న అధికారులు
- కారం, కర్రలతో తిరగబడుతూ కేసుల పాలవుతున్న మహిళలు
- జిల్లాలో 10వేల దరఖాస్తులు పెండింగ్

మంచిర్యాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అటవీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీల కష్టాలు దశాబ్దాలు గడుస్తున్నా తీరడం లేదు. పోడు వ్యవసాయదారులకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో సమస్య తీరకపోగా, ప్రతియేటా మరింత జఠిలం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొంతమందికి పోడు పట్టాలిచ్చినప్పటికీ అది సంపూర్ణం కాకపోవడంతో అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. దశాబ్దాల తరబడి హక్కుపత్రాలకోసం ఆదివాసీలు కళ్ల కాయ లు కాసేలా ఎదురుచూస్తున్నారు.

అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్వోఎఫ్ఆర్) ప్రాతిపదికన అర్హులైన వారికి పోడు భూములకు హక్కుపత్రాలు జారీ చేయాలని నిర్ణయించారు. 29 డిసెంబరు 2006 నుంచి ఆర్వోఎఫ్ఆర్ చట్టం అమల్లోకి రాగా 1930 నుంచి సాగు చేస్తున్న గిరిజనేతరులు, 2005కు ముందు నుంచి సాగులో ఉన్న గిరిజనులకు మాత్రమే హక్కు పత్రాలు పొందే వెసులుబాటు ఉంది. పోడు సమస్యను పరిష్కరించి 2005 నాటికి సాగులో ఉన్నవారిని గుర్తించేందుకు శాస్త్రీయపద్ధతిలో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలోని 14మండలాల్లోని 93 గ్రామాల్లో మొత్తం 33,418.19 ఎకరాల పోడు భూములు ఉన్నాయి. వీటిలో గిరిజనులకు చెందినవి 13,587.37 ఎకరాలు కాగా మిగతా 19,830.22 ఎకరాల్లో గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నారు. పోడు పట్టాల కోసం 2022 నవంబరు 8న ధరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కాగా అదే నెల 20న ముగిసింది. గడువు ముగిసే సమయానికి జిల్లావ్యాప్తంగా మొత్తం 11,877 దరఖాస్తులు రాగా, దరఖాస్తు దారుల్లో 4,503 మంది గిరిజనులు, 7,374మంది గిరిజనేతరులు ఉన్నారు.

● తొలివిడత 1,847 మంది ఎంపిక...

పోడు పట్టాలు జారీ చేసేందుకు దరఖాస్తుదారుల నుంచి తొలి దఫాలో జిల్లావ్యాప్తంగా మొత్తం 1,847 మందిని అర్హులుగా గుర్తించారు. మిగతా 10వేల పై చిలుకు దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. తొలి దఫాలో ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు మొత్తం 3,821.64 ఎకరాల భూమిని కూడా గుర్తించగా 2023 జూన్ 30న అప్పటి ము ఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇదిలా ఉండగా పోడుపట్టాలు ఇచ్చేందుకు దర ఖాస్తుదారుల్లో అతి తక్కువ మందిని ఎంపిక చేయడంతో ఆందోళనలు మొదల య్యాయి. మిగతా అర్హులకు రెండో దఫాలో అందజేస్తామని ప్రకటించినా... అది కార్యరూపం దాల్చలేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...

- మిగతా 7లో...

యూరియా కోసం రైతుల రాస్తారోకో

కోటపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొల్లూరు గ్రామం వద్ద 63వ నెంబరు జాతీయ రహదారిపై ఆదివారం రైతులు రాస్తారోకో చేపట్టారు. యూరియా కొరతతో అల్లాడిపోతున్నామని సకాలంలో ప్రభుత్వం యూరియా అందించకపోవడంతో ఇబ్బందుల పాలవుతున్నామని వెంటనే యూరియా అందించాలంటూ రైతులు జాతీయ రహదారిపై బైఠాయించారు. సుమారు గంటపాటు రైతులు బైఠాయించడంతో సిరొంచ, కాళేశ్వరం వెళ్లే వాహనాలు రహదారిపై నిలిచిపోయాయి. మరో వైపు మహారాష్ట్ర నుంచి వస్తున్న వాహనాలు అటు వైపు నిలిచిపోయాయి. వెంటనే యూరియా అందించాలని, లేదంటే పంటలు దెబ్బతింటాయని, తీవ్రంగా నష్ట పోతామని రైతులు వాపోయారు. రహదారిపై సమీపంలోని మూడు, నాలుగు గ్రామాలకు చెందిన రైతులు ధర్నా చేశారు. పోలీసుల చొరవతో ఆందోళన విరమించారు.

లక్షెట్టిపేట కోర్టు ఏజీపీగా సంతోష్

జన్నారం,సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట జూనియర్ సివిల్ కోర్టులో మండలంలోని హాస్టల్ తండాకు చెందిన అడ్వకేట్ బానావత్ సంతోష్ ఏజీపీగా(అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ఎంపికయ్యారు. మండల వాసులు వెనుకబడిని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఈ అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా పీఎస్ఆర్ జన్మదిన వేడుకలు


రక్తదాతలకు గుర్తింపు కార్డును అందజేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్


మంచిర్యాలలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


విశ్వనాథ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి) : మం చిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు జన్మదినవేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు కలెక్టర్ కుమార్‌దీపక్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. మంచిర్యాల కార్పొరేషన్, హాజీపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సోదరుడు కొక్కిరాల సత్యపాల్ రక్తదాతలకు కలెక్టర్‌తో పాటు ఆయన గుర్తింపు కార్డులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూములనరేష్, మహిళా అధ్యక్షురాలు పెంట రజితలతో పాటు తాజా మాజీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిఠాయిలు పంపిణీ

ఎమ్మెల్యే పీఎస్ఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్‌రావు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు

మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జననేత ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించా మన్నారు. నాయకులు కొంగల శంకర్ పాల్గొన్నారు.


దండేపల్లిలో పీఎస్ఆర్ జన్మదిన వేడుకలో కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

లక్షెట్టిపేట: పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు జన్మదిన వేడుకలను ఆదివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐబీలో కేక్ కట్ చేసిన అనంతరం నాయకులు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పింగిళిరమేష్, పట్టణ అధ్యక్షుడు ఎండి.ఆరీఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్‌కుమార్, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, యూత్ అధ్యక్షుడు వెంకటేష్, బొప్పు సుమన్, నాయకులు పాల్గొన్నారు.

దండేపల్లి : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి సంబురాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌జీవీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శు అక్కల వెంక టేశ్వర్లు, సతీష్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ వైస్ ఎం పీపీ రాజేందర్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, కమలాకర్, మోహన్, నవీన్, నాయకుల పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఆర్యోగంతో తిరిగి ప్రజాసేవలోకి రావాలని కోరుతూ గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, ఆల య సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆలయ ముఖ్య అర్చకు లు గోవర్ధన రఘస్వామి, పాల్గొన్నారు.

చెన్నూరు : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సా గర్ రావు జన్మదిన వేడుకలను చెన్నూరు పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానికసత్యసాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పీసీసీ అధ్యక్షుడు నూకల రమేష్, నాయకులు రాజేందర్, సతీష్, సంజయ్, స్వరూప్‌సింగ్, శ్రావణ్, రమే ష్, నవీన్, స్వామి పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ : పట్టణంలో ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు జన్మదినవేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పీసీసీ సభ్యుడునూకల రమేష్ కేక్‌కట్ చేసి నాయకులకు తినిపించారు. అనంతరం జాతీయ రహదారి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఎండీ ముజాయిద్ పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఒక్కేసిపువ్వేసి చందమామ... ఒక్కజాములాయే చందమామ అంటూ మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను ఆదివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని వి శ్వనాథ ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం ప్రధాన కూడళ్ల వద్ద, ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. బతుకమ్మ పాటలతో వీధు లన్నీ మార్మోగిపోయాయి. అనంతరం జన్మభూమినగర్ చెరువులో, ప్రధానకూడళ్ల వద్ద, రాళ్లవాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కాగా విశ్వనాథ ఆలయం ప్రధాన అర్చకుడు నరహరిశర్మ మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వం, ఆచార వ్యవహారాలకు బతుకమ్మపండగ అద్దం పడుతుందన్నారు. మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలో ఉదయం వ్యాపారులు వివిధరకాల పూలను విక్రయించారు. ప్రజలు పెద్దసంఖ్యలో మార్కెట్‌లోపూలను కొనుగోలు చేశారు.

మందమర్రిటౌన్ : పట్టణంలోని మహిళలు ఆదివారం ఎం గిలిపూల బతుకమ్మ సందర్భంగా గృహాల్లో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం పసుపు కుంకుమలతో గౌ రమ్మలను తయారు చేసి బతుకమ్మలో పెట్టారు. పూలను పూజించే ఏకైక పండగ బతుకమ్మ కావడంతో మహిళలందరు ఆనందంగా ఎంగిలిపూల బతుకమ్మ జరుపుకున్నారు.

దండేపలి : మండలంలోని ఊరురా అన్ని గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎంగిలి పువ్వుల బతుకమ్మ ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడల మహిళ బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

భీమారం : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మహిళలు, యువతులు ఉదయం తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూజలు చేశారు. సాయంత్రం ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి నృత్యాలు చేశారు.


మంచిర్యాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


దండేపల్లిలో ..